# ప్రాణము

-డి. లక్ష్మీనారాయణ

"బంగారమనువంటి పిల్లవాడు. ఈ పాడు రోగము దాపురించింది."

"చూస్తారేం? దావఖానకు తీసుకెల్లండి."

"అయ్యో, పాపం! ఆ కాల్లు ఎట్లు వంకర తిరుగుచున్నవో చూడు."

"అదిగో, ఆ చేతులుగూడ."

"అవ్వా! ఎట్లు సుల్లు తిరిగి పోతున్నాడో చూడు."




సాయంకాలం నీరెండలో, అల్లారుగా ఆడే పాడే నా బాబుకు వచ్చిన ఈ ఫిట్సుపై అచ్చట గూడిన జనం మాటలు నా చెవిన సోకుతూనే ఉన్నవి. ఈ ఆకస్మిక పరిణామానికి ఏ తండ్రి హృదయం కలత చెందదు? చేయునది లేక అప్రయత్నంగా నా బాబుతోపాటుగా రిక్షాలో కూర్చుంటిని.

"గాంధీ హాస్పిటల్‌కు త్వరగా పోనియ్." ఆ గుంపు నుండి ఎవరో కేకేశారు.

• • •

"నాన్నగారూ! తెల్లారింది. లే."

"ఎవరన్నారమ్మా?"

"మా అమ్మంది."

"కాలువండి."

"నిప్పు, పసుపుకొమ్ము తేండర్రా."

"దీనికే కాలువాలా?"

"నీ కేమి తెలుసమ్మ! అరువదీఆరు రోగాలకు అగ్గి సిచ్చ."

"ఇప్పుడు ఎనుకటి రోగాలు కావమ్మ పసుపు కొమ్ములోని కాలువ."

తమస్సును తొలగించి అజ్ఞానాంధకారంనుండి బయటపడి వెలుగును సాక్షాత్కారం చేసుకోవాలని సూచించేదే ఈ దీపావళి. భారతీయ పండుగలు కాని, పురాణములుకాని, ప్రాచీన భారతీయ వాఙ్మయం కాని మానవుని స్వయం కృషితో మాధవత్వాన్ని పొందుటకు మార్గమును నిర్దేశించినవే. అలాగని, భౌతికాన్ని మన వాఙ్మయం విస్మరించలేదు.

మనం ఆర్థిక, సామాజిక, సాంఘిక రంగాలలో ఎంతగానో పురోగాభివృద్ధి సాధించినా, మన జాతి ఇంకను తమస్సులో నుండి బయటపడలేదు. ఆ అజ్ఞానాన్ని పారద్రోలుటకు కృషి, చైతన్యం కావాలి.

దీపావళి పండుగ హిందువులు జరుపుకొను ఇతర పండుగల కంటె అధిక ప్రాధాన్యత గల పండుగ. విజయోత్సవానికి అనాదిగా వస్తే చిహ్నమే దీపావళి.

ఈ రోజు పేద, ధనిక అనే వర్గ భేదం లేకుండా ప్రతి గృహం, ప్రతి వాడ నిత్యకళ్యాణం పచ్చతోరణంగా కళకళలాడుతుంది. ప్రతివారు తమ శక్తి సంపదలననుసరించి గృహాలను రకరకాల దీప స్తంభములను, మండపాలను అమర్చి రంగురంగుల, చిత్ర విచిత్రాలతో ఎంతో వేడుకగా దీపాలు వెలిగిస్తారు.

ఈ దీపోత్సవం వెనుక అనేక కథలున్నవి.

ఈ రోజు 'నరకవధ' యే కాకుండా ఇంకా కొన్ని ముఖ్య ఘట్టాలు జరిగినవి. ఈ దినమందే శ్రీరామచంద్రుడు రావణాసురుని వధించిన తరవాత రాజ్య పట్టాభిషిక్తుడైనాడని, బలిచక్రవర్తి భగవంతునికి ఈనాడే దానమిచ్చి, మోక్షం పొంది ధన్యుడైనాడని, విక్రమార్క చక్రవర్తి ఈ పవిత్ర దినమందే పట్టాభిషిక్తుడై ఏకఛత్రాధిపత్యంగా రాజ్య పాలన చేసెనని గాథలు.

ప్రస్తుతం దేశాన్ని అలుముకున్న కారు చీకట్లను పారద్రోలి, అభ్యుదయ జ్యోతిని వెలిగించి ఈ దీపావళిని 'ప్రజల తేజో'వళిగా మార్చివేయుటే మన లక్ష్యంగా ప్రతిజ్ఞ చేయాలి. ★




రచన, ఫోటోలు:
**కాశీవఝ్ఝుల శ్రీరామారావు**

"మీ అమ్మకు తెలియదురా."

"పాలవాడు వచ్చాడుగా!" అమ్మ మాటను సమర్థించాడు.

"అరే, గోపీ! మీ నాన్నగారు లేచారా?" ఇంట్లోనుండి మా స్వరాజ్య కేక.

"నాన్నగారు తలదిండును పిసుకుతున్నారమ్మా!"

"త్వరగా లెమ్మను. ఎనిమిది అయింది." పడకగదిలోకి అడుగిడుతూనే అంది.

"లే, సతీష్! ఇది మీ అమ్మలాంటి తల దిండు. ఎంత మెత్తగా ఉందో చూడు."

"ఇదిగో, అటువంటి మాటలు వాడితో అనరాదని ఎన్నిమార్లు చెప్పాను!"

రుసరుసలాడుతూనే — "సరేలే, త్వరగా రా స్నానానికి" అని మాట పూర్తి చేస్తూనే వచ్చిన దారి పట్టింది.

"లే సతీష్! మీ అమ్మ ఈ రోజు భలేగుంది. ఏంటి విశేషం?"

"మా అమ్మ ఈ రోజు వెంకటేశ్వరునికి కొబ్బరికాయ కొట్టింది."

"వాడెవ్వరా?"

"అలా అనద్దు." లెంపకాయ లేసుకున్నాడు.

"ఏం?"

"దేవుడు, నాన్నా." రెండు చేతులు కలుపుతూ భక్తిపూర్వకంగా కండ్లు మూశాడు.

"ఎవరన్నార్రా?"

"మా అమ్మ."

"సరే. పద."

"గోపి నాన్నా! కాకయ్య పనికి పోతున్నాడు. టాటా చెప్పావా?" తిరిగి మా స్వరాజ్య కేక.

"పెద్ద కాకా! రాగా నాకు బతాసీలు తెస్తావా?"

"క్రొత్తగా అడుగుతున్నావేరా?"

"ఇదిగో 'టాటా', పెద్దకాకా!"

'టాటా' చెప్పి పెద్ద తమ్ముడు పనికి వెళ్ళాడు.

నా కొడుకును నేను ఒక్కడినే సతీష్ అంటాను. మిగిలిన వారు గోపి అనుట అలవాటు.

"నాన్నా! స్నానానికి రా." నా చెయ్యి పట్టుకొని అడించాడు.

"వస్తున్నానమ్మా."

"బాగ్గ దమ్మా?" తిరిగి నేనే ప్రశ్నించాను.

"ఇదిగో, నాన్నా."

"నా పండ్లు కీసు కీసు మంటున్నాయి, నీ యంటా నయా, నాన్నా?" నా కంటే వాడే పండ్లు బాగా శుభ్రపరుచుకునే వాడుగా అడిగాడు.

"మీ నాన్న పండ్లకు పాచు బలంరా, కీసు కీసు మనవు." సమయానికై వేచిఉన్న మా స్వరాజ్య వెక్కిరింపు.

"ఓ యబ్బో! నీ నేమి చెప్పరావద్దులే" అంటూనే నా పనులు పూర్తి చేసుకొన్నాను.

"సతీష్ నాన్నా! నేను స్కూలుకు పోయిరానా?"

"నే వస్తా." మాట పూర్తిచేస్తూనే నా బైక్‌పై ఎక్కాడు.

"ఇప్పుడు వద్దమ్మా. మరో రెండు సంవత్సరముల తరవాత వెళ్ళుదువులే." నా సతీమణి బుజ్జగింపు.

"ఇంగిలీసు బడికిపోత. అజయ్ పోతలేడు?" నా స్నేహితుని కొడుకును దృష్టియందుంచుకొని చెప్పాడు.

"మీ సారు 'సతీష్‌బాబు' అంటే నీవేమంటావు?" నా ప్రశ్న వింటూనే సైకిల్ దిగి క్రింద కూర్చుండి, తక్షణమే లేచి చేతులు గట్టి—

"ఎంది, చార్, అంట" అన్నాడు.

"ఇక నేను బడికి పోయేదా?"

"నాకు పైసలో?" నన్ను కదలనివ్వలే.

"ఇప్పుడు లేవు, నాన్నా." తప్పుకొనుటకు ప్రయత్నించాను.

"అగ్గో, ఈ జేబులో ఉన్నయి." జేబులు తడిమి, "అబద్ధమాడద్దు. మీదికి పోయినంత దేవుడు చూదులతో పొడుత్తడు" అని పైసకై వాడేదో పెద్ద ధర్మజ్ఞుని రీతిగా చిన్నారి చేతులు తిప్పుతూ నాకు సాప భీతులు బోధించాడు.

"ఇదిగో!" పైసలు ఇచ్చిన నిమ్మటనే నా బైక్ ముందుకు కదిలింది.


"టాటా!"

"టాటా!"

• • •

రైలు కేకతో నా పూర్వస్మృతినుండి వాస్తవానికి వచ్చాను. ఎంత టైమ్ అయిందో మా రిక్షా ఈ రైల్వే గేటు వద్ద ఆగి? వరంగల్ ఇంత పెద్ద పట్టణమయినా, మెయిన్‌రోడ్డుమీద అండర్‌బ్రిడ్జి నిర్మించలేదు. రోజుకు ఎన్నిమార్లు ఈ గేటు పడుతుందో రైల్వే వాండ్లుకూడా సరిగా చెప్పలేరేమో? ఈ గేటు పడ్డప్పుడు ట్రాఫిక్ పడే బాధ, జరిగే అన్యాయం స్వయంగా అనుభవించేవాడికే తెలుసు. ఆ జన సమూహంలో




# మా బాబు

(88 వ పేజీ తరువాయి)

టరులు విప్పింది. నిశాదేవిని ప్రతిఘటించుటకేమో అన్నట్లు అప్పటప్పుట విద్యుద్దీపాలు వెలిగాయి.

"సార్!" ఇప్పటికి అర డజన్ మార్లు దాటవచ్చు నా పిలుపు.

"ఊఁ." నిర్లక్ష్యముగా అందాలరాశినై పే మాస్తూన్న ప్రభుత్వ డాక్టర్ సమాధానం.

మన స్సుహాలో లేక శరీరమంతా వంకలు వంకలుగా తిరుగుతున్న మా బాబును చూస్తూ విలపించుతున్న అర్ధాంగి దయామయ స్థితి చూచిన నాకు ఒక వైపు బేదము, ఎన్నిమార్లు పిలిచినా "ఊఁ" తప్ప మరో సమాధానం ఇవ్వలేని ప్రభుత్వ హౌస్‌సర్జన్ పట్ల హేయముతో కూడిన కోపము ముప్పిరిగొనగా మరో మారు దీనాతిదీనముగా పిలిచిన పిలుపుకు "ఏమిటి?" అంటూ నా వైపు జూచాడు. అందుకు జాగు చేయుట తగదని మా బాబు పరిస్థితి వివరించాము. చిరచిర లాడుతూ ఏమేమో పరీక్షించి రిపోర్టు వ్రాసి నన్ను మరో రూముకు పంపించారు. ఏలాగయితేనేం? చివరకు అడ్మిషన్ రూములో ఒక రూపాయి, గేటుకీపర్‌కు ఒక రూపాయి, ప్యూనుకు ఒక రూపాయితో మా బాబును చిల్డ్రన్స్ వార్డులోనికి తీసుకొని వచ్చాము. డ్యూటీలో గల నర్సు రిపోర్టు జూచి ఏవో రెండు ఇంజక్షన్లు ఇచ్చారు.

● ● ●

"నాన్నా! నీకో కథ చెప్పనా?"

"ఊఁ, చెప్పు మరి."

"అనగా అనగా ఒక్క రాజు."

"ఊఁ."

"ఒక్క బాయి తవ్వించాడు."

"అరే, గోపి! అట్లాగా?" వాళ్ల అమ్మ సరిగా గుర్తు వేయుటకు ప్రయత్నించింది.

"ఆఁ పోతాంటె, పోతాంటె ఒక్క పైస దొరికింది." గుర్తు చేసుకొని సతీష్ కథ చెప్పుటకు ఉద్యుక్తుడయ్యాడు.

"ఊఁ."

"బాయిల ఒక్క బండ పడ్డది."

"ఊఁ."

"బండమీద ఒక్క చెట్టు మొలిసింది."

"ఊఁ."

"ఆహా! మీ తెలివి తెల్లారినట్టే ఉంది. బండ మీద చెట్టు మొలుస్తుందాండి! ఎట్లా మొలిసిందో అడగరేంటి?" నేను 'ఊఁ' అనుటే దోషమైనట్లు గేలి చేసింది.

"అరే, గోపి! ఈ కథ అట్టే బాగాలేదు. మీ నాన్నగారు పాట పాడుతాడు. నీవు డాన్సు చెయ్యనూ?" తిరిగి తల్లి కొడుకును రిక్వెస్టు చేసింది.

"ఓ! నాన్నను పాడమను." ఏదో పెద్ద డాన్సర్‌లా సవాలు చేశాడు.

"పాడండి."

"పాడను."

"ఎందుకు?"

"పాడను. అంతే."

"ఎందుకో చెప్పాలి."

"నాదో కండిషన్."

"ఏంటో చెప్పండది."

"నేను పాట పాడితే నీవు డాన్సు చేయాలి." నాకు నవ్వు ఆగలే.

"భలేవారండి. అదేం కుదరదు. ఊఁ పాడండి. గోపి, నాన్న రెడీ." నా భార్య కామెన్నుతో నా పాట మొదలయింది.

"అమ్మ, అమ్మ ముల్లు గుచ్చుకున్నాది, మావా!"

"అలాకాదు, నాన్నా! అమ్మ, అమ్మ ముల్లుగుచ్చుకున్నాది, బావా, ముల్లు తీసి. . ." చేతులు తిప్పుతూ, కాళ్ళు కదుపుతూ, చూపులు అనేక వైపుల తిప్పుతూ మా సతీష్ బాబుకు తోచిన విధంగా డాన్సు చేశాడు. ఆ సమయంలో కుటుంబ సభ్యులందరు వాడి చుట్టూ మూగారు.

"అమ్మా! మరో పాట పాడనా?"

"పాడుతూ డాన్సు చెయ్."

"మా నాన్న వస్తున్నాడు, ముద్దులు తెస్తున్నాడు."

"ఊఁ, మా నాన్న ముద్దులు తెస్తే తింటామనుకున్నావు!" మా అమ్మ ఎకసక్కెం.

"నీ కియ్య. " బుంగమూతి పెట్టి ముద్దులు తన వద్ద ఉన్నట్లే పోయ్యాడు.

"నా కియ్యవు, నాన్నా?" సమయానికై వేచిఉన్న మా నాన్న ప్రశ్న.

"నీకు, అమ్మకు, నాన్నకు అందరికిత్తా."

"నాన్నమ్మకో?" తిరిగి నాన్నగారి ప్రశ్న.

"ఊఁహూఁ."

"నువ్వు ఇయ్యాలి గుంజిగాడవు! నా కొడుకు లేడటరా?" కోపంతో కూడిన అమ్మ నటన.

"మా నాన్న." నన్ను గట్టిగా పట్టుకొని ధీమాగా మా బాబు సమాధానం.

"నా కొడుకు కాదటరా?" అమ్మ చిరుకోపం ప్రదర్శించింది.

"ఊఁ, మా నాన్న." తిరిగి అదే జవాబు.

"గోపి నాన్నా! ఉదయం నే కెప్పిన పాట పాడు." మా తమ్ముని రిక్వెస్టు.

"గాంధి పుట్టిన దేశమా ఇది? నెహ్రూ కోరిన సంఘమా?"

"అది కాదు, హిందీ పాట."

"జిందగీ ఏక్ సఫర్ హై సుహానా. . .

యహాఁ కల్ క్యా హో కిసనే జానా. . ." మా బాబునుండి ఆ పాట నేను వినలేక నోరు మూశాను.

"ఏంటండి! పాట పూర్తిగా పాడనియ్యండి." అర్థం తెలియని నా భార్యకు ఆ పాట పూర్తిగా వినాలనే ఆరాటం.

● ● ●

"ఏమండి! నిద్ర పోతున్నారా?"

"లేదు."

"ఇదిగో, చూడు. మన బాబు ముక్కునుండి నెత్తురు వచ్చింది." కన్నులనుండి నీరు జారగా క్రింది పెదవిని పై పన్నుతో గట్టిగా నొక్కి పట్టింది.

నా ఒళ్ళు ఝల్లుమంది. ఆట నిలువలేకపోయాము.

"నీవు ఇక్కడే ఉండు. నేను నర్సు దగ్గరకు వెళ్ళి తోడుకొస్తా."

రాత్రి ఒంటిగంట కావస్తుంది. ఒక వయస్సు మళ్ళిన హెడ్‌నర్సు (బహుశా హెడ్‌నర్సే కావచ్చు) పేషెంట్సుకై ఉంచిన బెడ్‌షీట్సుపై మత్తుగా నిద్రలో జోగుతూంది. మరొక పడ్డ దుస్తుల్లో ఉన్న స్త్రీ మరొక వైపు కమ్మని కల గంటూ గుమ్ముగా ఒక మూల నిద్ర పోతూంది. పనిలో అలిసిపోయిందేమో ఒక నవనవలాడే నర్సు కుర్చీలో కూర్చుండి టేబుల్‌పై తల వాల్చి నిద్రలో నవ్వుతూంది. ఇది ఆ వార్డులోని ఆఫీసు గదిలోని అవస్థ. ఎవరికి నా బాబు అవస్థ చెపుతామన్నా విసే స్థితిలో లేరు. ఇంతలో నా అవస్థ గ్రహించి భగవంతుడే పంపాడేమో బాత్‌రూమ్ నుండి మోముకు పట్టిన స్వేదబిందువులను చేతిరుమాలుతో తుడుచుకుంటూ యౌవనపు బిగిలో నున్న ఒక నర్సు అక్కడకు వచ్చింది. బహుశా నే నట కనపడుట ఆ నర్సుగారికి ఇష్టంలేదు కాబోలు, రుసరుసలాడుతూ నా వైపు ఆవిడగారి తీక్ష్ణ దృక్కులను ప్రశ్నార్థకంగా ప్రసరించింది. ఆవిడగారికి ఇష్టము లేకపోయినా నా బాబు కష్టము గూర్చి చెప్పక తప్పలేదు. నా బాబు కష్టము తీర్చుట ఒకరి చేత కాదు కాబోలని దయామయుడగు భగవంతుడు బట్టలు సర్దుకుంటున్న యువకుని అదే బాత్‌రూమ్‌నుండి మాకు ప్రసాదించాడు. అబ్బ! భగవంతుని లీలలు వర్ణింప తరమా? ఏవేవో పరికరాలు తెచ్చి నా బాబుకు గ్లూకోజ్‌వాటర్ ఎక్కించుట మొదలుపెట్టారు.

బహుశా ఆ నర్సుకూడా అప్పటిదాక ఒరులకు సేవలు చేసి చేసి అలిసి ఉండవచ్చు. అందుచేతనే నా బాబుకు గ్లూకోజ్ వాటర్ ఎక్కించుటలో జాయింట్ విడిపోవుట చేత ఆ సీసాలోని వాటర్ క్రింద పోయింది. పోగా మిగిలిపోయిన దానిని ఎక్కించుట విఫలమయింది. మా బాబు ముక్కునుండి ఒక రకమైన ద్రవపదార్థము బయటకు వచ్చుట మొదలయింది. అంతేకాదు, ఇంతకుముందు లేని కొత్త రోగచిహ్నము వెలువడ్డది. అదే మూతి వంకరపోయింది. రికార్డు తీసి చూడగా, నిజంగా మా బాబు విషమ పరిస్థితి ప్రోగ్రెస్‌లోనే ఉంది. భావి పరిస్థితిని చూపుతూ గ్రాఫులో జ్వరం 104° పెరిగి ఉంది. ఇంత జరిగిన పిమ్మట ఒక తండ్రి మనస్సు తన కొడుకు వైపు, ఆ నర్సు ఎడల ఆ క్షణాన ఏ విధంగా ఉంటుందో ఊహించవచ్చు.

"సిస్టర్! మా బాబు పరిస్థితి ఎట్లుంది?"

"తెల్లారేవరకు చక్కబడుతుంది." విసుగుతో కూడిన జవాబు.

"మీరు ఇచ్చిన గ్లూకోజ్‌వాటర్ మా బాబుకు ఎక్కలేదు గదా?"

"ఏంగాదయ్యా, ఎన్ని మాట్లు చెప్పాలి?" ఏదో అత్యవసరమైన పని ఉన్నట్లు, నా మాట వినిపించుకోకుండా వారు అప్పటినుంచి వెళ్ళిపోయారు. ఇదంతా చూస్తూ నిర్ఘాంతపోయి శిలాప్రతిమలా నిలిచిన నా భార్య మోము చూడలేక, వేయునదిలేక పడిపోవునేమో అను భీతిచే నెమ్మదిగా కూర్చుండబెట్టాను.

● ● ●

"సతీష్ నాన్నా!"

"ఊఁ." ఏదో పెద్ద ఫిలాసఫర్ విధంగా పోజు పెట్టి కూర్చున్నాడు.

"నిన్నేనమ్మా."

"ఊఁ." తిరిగి అదే సమాధానం.

"ఏమయిందేంటి— అలా కూర్చున్నావు?"

"ఇకమండి నీతో మాట్లాడను" అంటూనే మాటలు ప్రారంభించాడు.



ఆలింగనం ( దారుశిల్పం )

—గిడుతూరి లక్ష్మీనారాయణ

( బొంబాయి—6 )

"ఏం!"

"అంతే." జవాబులో దృఢత్వము.

"ఏం జరిగిందేంటి?"

"విన్ను కోసి మోర్గ్లె పారేత్తా." ఇక కోపాన్ని అపుకో లేకపోయాడు.

"నీ సొమ్మ్కు ఏమి పెట్టావురా? నా కొడుకును కోస్తానంటున్నావు?" అప్పటికి వచ్చిన మా అమ్మకోపము ప్రదర్శించింది.

"ఉదయం మా అమ్మను దివాన అన్లే?" కోప కారణం బయటపెట్టాడు.

"ఓ అదా సంగతి!" మా బాబును దగ్గరకు తీసుకొన్నాను.

కాని, వాడి కోపము తగ్గిన సూచనలు కానరాలేదు.

"నీకు పైసలివ్వనా?"

"అన్ని నాకే." దగ్గరగా వచ్చాడు.

"ఓ అన్ని నీకే."

"నా మాట వింటావా?" తిరిగి నేనే ప్రశ్నించాను.

"ఓ అలాగే." పైసతో పరమేశ్వరుణ్ణి అడియ్యవచ్చు అనే మాటలను మా బాబు బుజావు పరిచాడు.

"నీవు పెద్దవాడవయ్యాక ఏం జేస్తావు?"

"అందరిని కోసి మోర్గ్లె పారేస్త."

"అలా కాదమ్మ, అన్యాయం జేసిన వాళ్లను కాల్చెయ్యాలి."

"మరి నాకు తుపాకో?" అన్యాయానికి అర్థము తెలిసినట్లే పోజు ఇచ్చాడు.

"తుపాకి అదే దొరుకుతుంది. కాని, అన్యాయం అంటె తెలుసా?"

"నువ్వే చెప్పు."

"లంచాలు తీసుకొనే వారిని."

"ఊఁ."

"చేయవలసిన పనిని ఎగవేసే వారిని."

"ఊఁ."

"ఊరక కూర్చుండి తినేవారిని."

"నానమ్మను గూడనా?" మా అమ్మ పనిచేయుట లేదని నా బాబుకు ఎవరు చెప్పారో ఏమో? చిన్న క్రమ తుపాకిని పట్టుకునే పొజిషన్‌లో ఉంచి మా అమ్మకు గురి పెట్టాడు.

"అరే! నీవు పెద్ద పెరిగేవరకు నే మంటే నీవ కాల్చేట్టుగానే ఉన్నావు. ముందు నీవు పెద్దవాడవయి కారాదు?" మా అమ్మకు ఒక రకమైన తృప్తి కలిగింది

"ఇందో నానమ్మా! నావుకన్న పెద్దగా ఉన్నాడు." నేను కూర్చున్న కుర్చీ మీదికి ఎక్కి చూపించాడు. బహుశా ముందు చేయవలసిన పని ఇప్పుడే మొదలెట్టాలని వాడి ఉద్దేశమేమో?


మా అమ్మ బుగ్గలు నొక్కుకుంటూ—"ఏం పెడు మంత్రం కాలమురా!" అంది.

"[illegible] కాదమ్మా, ఒకరు సంపాదించిన రూపాయలతో వాళ్ల నోళ్లు, వీళ్ల నోళ్లు గొట్టి ఒరులను పీడించి [illegible] ఒకటికి వెయ్యింతలు చేసేవారిని."

"ఊఁ." వాడి దృష్టి పైసలపై మళ్లింది.

"[illegible] ఉద్యోగం లేక ఊరక తిని తిరిగేవారినో?" నా సహనానికి ఎందుకు వచ్చిందో ఈ ధర్మ సందేహం

"నీవే చెప్పుతున్నావుగా ఉద్యోగం లేదని? తిని తిరుగక [illegible] చేసేదేంటి? అది వారి తప్పు కాదు.'



సింగారం

చిత్రం—పి. ఆగాచార్య (ధర్మపురి)

"మరి ఎవరిది?" నన్ను నిలదీసింది.

"సరియైన విద్య గలిగిన ఏ దేశములోనివారు నిరుద్యోగులు కాలేరు. ఇదంతా ఒక్క విద్య లోపమే."

ఇదంతాకూడా వాడికి తెలిసినట్లు నా వైపు జూచాడు. ఆ చూపులో ఏదీ నా పైన అనే భావం కొట్టవచ్చినట్లు కనపడింది.

• • •

"సిస్టర్! మా బాబు జబ్బు అధికమయింది, సిస్టర్." కంఠము బాధతో రుద్ధమయింది.

"నన్నేమి జేయమంటావు?" కసిరింది.

"ఈ వార్డు స్పెషలిస్టుకు ఫోను జేయండి. మీరు ఈలా జాగుచేస్తే నా బాబు పరిస్థితి చేయి జారిపోతుంది." ఎంతో బలవంతంమీద ఈ మాటలు నా నోటినుండి పెకిలాయి.

"ఏమయ్యా! ఈమాత్రానికే మీ బాబుకై స్పెషలిస్టుకు ఫోన్ చెయ్యాలా?" రుసరుసలాడుతూ అటునుండి కదిలింది.

"స్పెషలిస్టుగారు ఎప్పుడొస్తారు?" మా బాబుపై గల ప్రేమకై ఆవిడను అనుసరించక తప్పలేదు.

"ఏం, అంత తొందర? ఇంకో మూడు గంటల్లో వచ్చేస్తాడు." కన్న కడుపా? పెంచిన చేతులా? కడుపు సమాధానంతో కదులుతూనే ఉంది.

అనాలోచితంగా నా చూపు చేతి వాచీపై పడింది. ఉదయం ఏడు గంటలు కావస్తుంది. దాదాపు పది గంటలు కావాలి. ఎందులకో నా మనస్సు కీడును శంకిస్తున్నది. ప్రభుత్వపు హాస్పిటల్ నర్సు అడుగులో అడుగు వేశాను. వాలోగల ఓర్పును కూడగట్టుకొని చివరిసారిగా ప్రశ్నించాను:

"పేషెంటు పరిస్థితి విషమించితే మీరు స్పెషలిస్టుకు ఫోను చెయ్యవచ్చు గదా?"

"ఓ యబ్బో! అలా చేస్తే మాపైవారు కోప పడుతారు."

ఈ మారు అదో మాదిరిగా చేతులు, కండ్లు తిప్పుతూ సమాధానం ఇచ్చింది. ఇంకా నయం. కాళ్లు మాత్రం ఊపలేదు. అవి తప్పక పక్కనున్న నాకు తాకేవే.

చేయునది లేక, ఇక నోట మాట రాక, ధనం లేక, అందులకు నా భార్య మోము చూడలేక, విధి వంచితుడగు నా బాబును విడువలేక, నా బాబు వద్ద కూర్చుండి ప్రతి సెకనుకూడా లెక్కిస్తున్నాను. అబ్బ! అరువది సెకములంటే మాటలా? ఆ నిమిష కాలము నాకు ఒక మన్వంతరముగా గడిచిపోయినది. మా బాబు స్థితిని చూస్తున్న నా మనస్సు కీడునే మరీ మరీ శంకిస్తున్నది. అనేక రకాల యోచనలతో నిమిషాలు, గంటలు గడిచి పోతున్నవి.

ఒకసారి మా బాబు కాళ్ళు వంకరలు తిరుగుతే మరో పదిహేను నిమిషాలలో చేతులు, మరో అర గంటలో మూతి, మరో పావు గంటలో శరీరమంతా ఈ విధంగా, వర్ణనాతీతంగా వంకరలు పోతున్న మా బాబు మెడ కూడా వెనుకకు పోతున్నది. ముక్కునుండి ఎడతెరిపి లేకుండా ఒక రకమైన ద్రవపదార్థము బయటకు వస్తున్నది.

అబ్బ! అప్పుడయింది పది. 'రాజు వెడలె సభకు రవి తేజము లలరగ' అన్నట్లు స్పెషలిస్టు బయలుదేరింది. ఆవిడగారిని చూడగానే మా బాబు బ్రతకగలడనే ఆశ లేశమాత్రంగా జనించింది. తక్షణమే మా బాబుతో ఆవిడ వద్దకు బయలుదేరాను. కాని, నర్సులు మా బాబును తిరిగి పరుండబెట్టారు. ఇక ఆగలేక ఆ మాట నాలుగు డిగ్రీల టెంపరేచర్ చూపు ప్రోగ్రెస్ రిపోర్టుతో సహా ఆవిడగారి ముందు హాజరయ్యాను. ఏమిటి విశేషమన్నట్లు ఆవిడగారి చూపులు ప్రశ్నించాయి.

"మా బాబు సీరియస్‌గా ఉన్నాడు, మేడమ్."

"ఎప్పుడు అడ్మిట్ అయ్యాడు?"

"నిన్న సాయంకాలం ఆరు గంటలకు."

"మా ఇంటికి నీవు వచ్చావా?"

"లేదు, మేడమ్."

ఈ సంభాషణ పూర్తి అగువరకు ఆవిడగారు ప్రోగ్రెస్ రిపోర్టు చూచుట పూర్తి అయింది.

"చూడబ్బాయి! మీ బాబును మీరు ఇక ఇంటికి తీసుకెళ్లవచ్చు. ఇక ఉంచి లాభం లేదు."

నా శరీరాన్ని అనేక ముక్కలు చెక్కలుగా కోసినా ఆ బాధ ఈ మాట కంటె తక్కువే.

"మా బాబును ఇందులో అడ్మిట్ చేసి ఇప్పటికి పదహారు గంటలయింది." భోరుమన్నాను. ఇక మాట పెకలలేదు.

"నేను ఈ పదహారు గంటలు మీ బాబును చూడలేదనేనా నీ ఉద్దేశం?"

ఇంతలో 'గోపీ' అంటూ పెద్ద కేక వినవడ్డది. నిశ్చేష్టుడనైన నన్ను ఇద్దరు లేపి, "ఇదిగో, ఇక్కడ, ఇక్కడ సంతకాలు చేయ్" అంటూ ఏవేవో చూపించారు. ★